# తెలుగు వెలుగులు

## (తెలుగువారమండీ...)



జె.వి.వి. సత్యనారాయణ మూర్తి

# తెలుగు వెలుగుల వరుసక్రమం


| | | |
|---|---|---|
| 1. | తెలుగు జాతి చరిత్ర– ప్రాచీన, మధ్య యుగాలు | 8 |
| 2. | తెలుగు జాతి చరిత్ర– ఆధునిక యుగం | 65 |
| 3. | 20వ శతాబ్దంలో తెలుగు సాహిత్య వికాసం | 89 |
| 4. | తెలుగు కథా రచయితలు | 134 |
| 5. | తెలుగు సాహితీ చరిత్ర పరిశోధకులు | 170 |
| 6. | తెలుగులో బాల సాహిత్యం, శతక సాహిత్యం | 180 |
| 7. | నాకు నచ్చిన తెలుగు కవులు | 196 |
| 8. | తెలుగు నాటక రంగం | 224 |
| 9. | తెలుగు జానపద, లలిత కళారూపాలు | 239 |
| 10. | తెలుగు జాతీయాలు, సామెతలు, పొడుపు కథలు | 258 |
| 11. | తెలుగు భాష స్వరూప, స్వభావాలు | 271 |
| 12. | వివిధ రంగాల్లో తెలుగు వెలుగులు | 280 |
| 13. | తెలుగు భాష భవిష్యత్తు | 320 |
| 14. | 1. ఆంధ్ర వైభవం–1 | 328 |
| 15. | 2. ఆంధ్ర వైభవం–2 | 333 |
| 16. | 3. ఆంధ్ర వైభవం–3 | 337 |
| 17. | ముగింపు | 343 |

# తెలుగుజాతి చరిత్ర-ప్రాచీన, మధ్య యుగాలు

## తెలుగు జాతి చరిత్ర- ప్రాచీన యుగం

తెలుగు వారమండీ...

ఏమండీ...! మనం తెలుగువారమండీ. ఇదేమిటి? ఆదివారం, సోమవారం.. లాగ తెలుగువారం కూడా ఉందనుకుంటున్నారా? ఇది అటువంటి వారం కాదండి. మనమందరం తెలుగువాళ్ళం అని దీని అర్థం. ఔను.. మనం తెలుగువాళ్ళమే... కాని మనగురించి మనకు ఏం తెలుసు? ఎంత తెలుసు? టీ.వీ.లలో వచ్చే క్విజ్ ప్రోగ్రాములలోనో, 'ఎవరు కోటీశ్వరుడు?'లాంటి షోలలోనో మన తెలుగు భాష, సంస్కృతి, చరిత్ర, గొప్పదనం గురించి ఏవైనా ప్రశ్నలు వేస్తే, వాటి సమాధానాలు విని సంతోషించడం తప్ప. తెలుగు భాష గురించి ఆలోచించే తీరిక లేనప్పుడు- ఇక వైభవం, ప్రాభవం.. ఇలాంటి వాటి గురించి ఎందుకంటారా? అయితే మీ ఇష్టం. కొన్నాళ్ళకి మనం మాట్లాడు కోవడానికి, అది కూడా తెలుగులో కుదిరితే... మామూలు విషయాలు తప్ప మరేం ఉండవు. ఉన్నామా... తిన్నామా... పడుకున్నామా... అంతే. వేరే భాష మాట్లాడే పొరుగు రాష్ట్రం వాడెవడో వచ్చి చెప్తే తప్ప, మన తెలుగువాళ్ళలో గొప్పవాడెవడో మనకే తెలీదు. మనం ఉంటున్న ఊరి గురించి, ఇక్కడి అభివృద్ధికి కృషి చేసిన వారి గురించి మనలో ఎంతమందికి తెలుసు? ఏమీ సరిగ్గా తెలియనప్పుడు మనం దేన్ని గౌరవిస్తున్నామో, ఎందుకు గౌరవిస్తున్నామో తెలియదు. అలాగే దేనిని తూలనాడుకుంటున్నామో, దేనిని మనం రక్షించుకోవాలో, దేనిని పోగొట్టుకుంటున్నామో... తెలియని అయోమయ పరిస్థితిలో పడిపోతాం. ఇది మనతోనే ఆగిపోదు. మన పిల్లలకు, వారి తరువాతి తరాలకు కొనసాగుతుంది. దానివల్ల మన మూలాలను మనం మర్చిపోయే ప్రమాదం ఏర్పడుతుంది. అందుకే మనం మేలుకోవాలి. ఇతరుల్ని మేలుకొలపాలి.

మన తెలుగు భాష– మన మాతృభాష. అంటే అమ్మ భాష. ఉన్న ఊరూ, కన్న తల్లీ– వీటిని మరచి ప్రవర్తించడం క్షమించరాని నేరం. అలాగే మనం పుట్టి పెరిగిన భాషను విస్మరించడం కూడా మహా నేరం. ఉద్యోగం కోసమో, ఉపాధి కోసమో మనం ఇతర ప్రాంతాలకు, ఇతర దేశాలకు పోయినా, ఇతర భాషలను నేర్చుకున్నా మన భాషను మరువ కూడదు. మన భాష మీద చిన్నచూపుతో, దీనిని పట్టించుకోకుండా, ఇతర భాషలనో లేక ఇంగ్లీషునో పట్టుకుని వ్రేలాడేవాడు, ఎప్పుడో ఒకప్పుడు పరిహాసానికి, అవమానానికి గురి అవుతాడు. పులితోలు కప్పుకున్నంత మాత్రాన, నక్క పులి అవదు కదా! మనం వెళ్ళి, ఇతర దేశస్థులతో కలిసిపోయి వాళ్ళ భాష నేర్చేసుకుని, మాట్లాడేసినంత మాత్రాన, వాళ్ళు మనకి కిరీటాలు, భుజకీర్తులు పెట్టరు. మనల్ని ఎప్పుడూ పరాయి వాళ్ళలాగే చూస్తారు. అదే మన భాష, సంస్కృతి, ఆచారాలు పాటిస్తూనే వారితో స్నేహంగా ఉన్నామనుకోండి. వారు మనల్ని గౌరవిస్తారు. “Be a Roman in Rome” అనే నానుడి ఉంది కదా! అంటారేమో! దాని అర్థం– రోమ్‌లో ఉన్నప్పుడు అక్కడి నియమ నిబంధనలు పాటించమని. అంతేగాని రోమన్ల వేషం వేసుకుని తిరగమని కాదు.

అందుచేత, నేను చెప్పొచ్చేదేమిటంటే, ముందు మన గురించి మనం తెలుసుకోవాలి. మన భాష, దాని వికాసం, మన జాతి, మన సంస్కృతి, మన సాంప్రదాయం, మన ఆచార వ్యవహారాలు, మన చరిత్ర, మన ఆధ్యాత్మిక సంపద, మన గ్రంథాలు, మన సాహిత్యం, మన సంగీతం, మన కవులు, మన కళాకారులు, మనదేశంలో తెలుగు భాషకు, తెలుగు వారికి ఉన్న స్థానం, ప్రపంచంలో మన తెలుగువారికి ఉన్న గుర్తింపు– ఇలా ఎన్నో విషయాలను మనం తెలుసుకోవలసిన అవసరం ఉంది. వీటన్నిటిని– వీలైనంత సంక్షిప్తంగా, వీలైనంత సరళమైన భాషలో అందించడానికి చేసిన ప్రయత్నమే– ఈ చిన్ని పుస్తకం. అందుకని... రండి, పదండి..

మన గురించి మనం తెలుసుకుందాం.

**మనం ఆంధ్రులమా? లేక తెలుగువారమా?:–**

## కాలాముఖ శాఖ

తెలంగాణలో మొదట **'కాలాముఖ'** శైవం వ్యాప్తిలో ఉంది. వీరు శ్రీశైలాన్ని ప్రధాన కేంద్రంగా చేసుకున్నారు. కల్యాణి చాళుక్యరాజైన సోమేశ్వరుడు, కాకతీయులు ఈ మతశాఖను ఆదరించారు. ఆ తర్వాత వేములవాడ (కరీంనగర్ జిల్లా), అలంపూర్ (మహబూబ్‌నగర్ జిల్లా) ప్రాంతాల్లో కాలాముఖ శైవం విస్తరించింది. ఇక్కడ వీరి మఠాలున్నాయి. వీరి క్షేత్రాల్లో **'సింహపరిషత్', 'శక్తి పరిషత్'**లను ఏర్పాటు చేసి విద్య నేర్పించేవారు. వీటిని వీరశైవుల అనుభవ మండపాలు, గోళకీ మఠస్థుల విద్యా మండపాలతో పోల్చవచ్చు. వీరు మఠాలతో పాటు సత్రాలను కూడా నెలకొల్పి చదువులు చెప్పారు. అన్నదానం చేశారు. వీరి పాండిత్యం, తపఃసిద్ధి కాకతీయులను ఆకర్షించింది. వీరు కాకతీయ రాజులకు గురువులుగా శైవదీక్షలను ఇచ్చారు. శ్రీశైలంలోని మల్లికార్జున మఠాధిపతి రామేశ్వర పండితులు.. బేతరాజు దుగ్గరాజు, రెండో ప్రోలరాజుకు శివదీక్ష ఇచ్చారు. కాలాముఖాచార్యులు కూడా అనేక మందికి శివదీక్ష ఇచ్చారు. కాకతీయులు మొదట జైన మతాన్ని అనుసరించారని ప్రతీతి. ఆ తర్వాత కాలాముఖ శైవమతాన్ని ఆదరించారు.

ప్రతి కాలాముఖ మఠం ఒక గొప్ప విద్యాకేంద్రంగా వర్ధిల్లింది. ఇందులో తర్కం, వ్యాకరణం, జ్యోతిషం, మీమాంస శాస్త్రాలను బోధించేవారు. అలంపూర్‌లో **'బ్రహ్మపురి'** అనే ఘటిక (వైదిక పాఠశాల) ఉన్నట్లు అక్కడ వేయించిన శాసనం ద్వారా తెలుస్తోంది. ఇది కాలాముఖ శాఖకు చెందిన ఘటికగా నిర్ధారించారు. ఈ శాసనంలో 'ఘటిక అధిపతి' అనే అర్థంతో 'గదాశశి' పదాన్ని ఉపయోగించారు.

కాలాముఖులు తెలంగాణా ప్రాంతంలో అనేక చోట్ల **'బ్రహ్మపురి'** పేరుతో ఘటికలు నడిపినట్లుగా ఆధారాలున్నాయి. ఘటికలో 14 రకాల విద్యలు నేర్పేవారు. వీటిలో వేద వేదాంగాలు, ధర్మసూత్రాలు, న్యాయ, వైశేషికాలు, పురాణాలు ముఖ్యమైనవి.

1119 కాలం నాటి పేరూర్ శాసనంలో ప్రజలందరూ సమావేశమై చదువుకునే వారని, ప్రతి పిల్లవాడికి హెర్జుంక (నాణెం) చొప్పున దానం చేయాలని, ఆ ధనాన్ని కుప్పన భట్టోపాధ్యాయునికి చెల్లించాలని తీర్మానించినట్లు పేర్కొన్నారు. ఈ కాలానికి చెందిన పండితులందరూ చతుర్థ కులస్థులు (శూద్రులు)గా తెలుస్తోంది. కల్యాణి చాళుక్య రాజైన మూడో సోమేశ్వరుడు, కాకతీరుద్రుడు రాజనీతి గ్రంథాలు రాశారు. బద్వేల్ ప్రాంతానికి చెందిన కాకతీయ సామంతుడు బద్దెన కూడా రాజనీతి గ్రంథం, సుమతీ శతకం రాశాడు. గోనబుద్ధారెడ్డి, భాస్కరుడు, నన్నెచోడుడు మొదలైన వారందరూ చతుర్థ కులస్థులేనని తెలుస్తోంది. భీమయ పాండ్య **'మార్గదేశీ'** కవితలు రాశాడు.

కర్ణాటకలో కల్యాణి చాళుక్యుల పతనం తర్వాత కాలాముఖ శైవం ప్రాభవం కోల్పోయింది. దీని స్థానంలో బసవేశ్వరుడు వీరశైవాన్ని అభివృద్ధి చేశాడు. తెలంగాణలో కాకతీయులు బలపడిన తర్వాత గణపతి దేవుడి కాలం నుంచి 'గోళకీ మఠం' ప్రాచుర్యంలోకి వచ్చింది. 13వ శతాబ్దంలో కాలాముఖ మతం క్షీణించింది.

## పాశుపత శైవం

గణపతి దేవుడి కాలంలో పాశుపతం ప్రాచుర్యంలోకి వచ్చింది. దాహాల దేశానికి చెందిన గోళకీ మఠ శైవాచార్యులు కాకతీయుల కాలంలో పాశుపత శైవం (శైవ మతంలోని ప్రాచీన శాఖ) వ్యాప్తికి పాటుపడ్డారు. ఈ మఠాధిపతి **'విశ్వేశ్వర శంభు'** మొదట గణపతి దేవుడికి శివదీక్ష ఇచ్చారు. ఆ తర్వాత రుద్రమదేవి, రెండో ప్రతాపరుద్రుడు కూడా ఈయన ద్వారా శివదీక్ష తీసుకున్నారు. కాకతీయుల ఆదరణతో విశ్వేశ్వరుడు తెలంగాణ, ఆంధ్ర ప్రాంతాల్లో గోళకీ మఠాలు స్థాపించాడు. అనేక శివాలయాలు నిర్మించాడు. వీటికి అనుబంధంగా విద్యాలయాలు, సత్రాలను ఏర్పాటు చేసి పాశుపత మతాన్ని ప్రచారం చేశాడు. ఏలేశ్వరం (నల్గొండ), వేములవాడ (కరీంనగర్), కాళేశ్వరం (కరీంనగర్), శ్రీశైలం (కర్నూలు), భట్టిప్రోలు (గుంటూరు) తదితర ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేశారు.

# తెలుగు జాతి చరిత్ర - ఆధునిక యుగం (1875-1975)

ఇది స్పష్టమైన విభజన కాదు. సుమారుగా ఏర్పరచుకొన్న పరిమితి మాత్రమే. అధునిక యుగ సాహిత్యంలోకి, సామాజిక పరిస్థితులలోకి వెళ్ళే ముందు ఆనాటి రాజకీయ వాతావరణం, ఆధ్యాత్మిక రంగం ఎలా ఉండేవో ఒక్కసారి పరిశీలిద్దాం. వ్యాపార నిమిత్తం మన దేశంలోకి ప్రవేశించిన పోర్చుగీసు, ఫ్రెంచి, ఇంగ్లీషు వారు వివిధ ప్రాంతాలలో తమ స్థావరాలను ఏర్పాటు చేసుకొని బలోపేతమయ్యారు. స్థానికంగా ఉన్న రాజుల మధ్య చిచ్చులు పెట్టి, వాటిని తీర్చడానికి సైనిక సహాయం చేసే నెపంతో వారి నుంచి కప్పంగా పెద్ద ఎత్తున ధనాన్ని వసూలు చేసేవారు. అది తీర్చలేని రాజుల రాజ్యాలను కబళించే వారు. ఎదురు తిరిగిన వారిని తమ ఆధునిక సైనిక బలంతో అణచి వేసేవారు. అందుకు ఉదాహరణ వీర పాండ్య కట్ట బ్రహ్మన. వారసులు లేని రాజ్యాలను కబళించే దురుద్దేశంతో దత్తత చెల్లదని చట్టం తెచ్చిన గవర్నర్ జనరల్ డల్హౌసీ గ్వాలియర్ రాణి ఝాన్సీ లక్ష్మీబాయి రాజ్యాన్ని కబళించబోయాడు. ధైర్యంగా తిరుగుబాటు చేసిన ఆ వీర నారి యుద్ధంలో ప్రాణాలు కోల్పోయింది. అదే సిపాయిల తిరుగుబాటుకు కూడా కారణమయ్యింది.

1857లో జరిగిన సిపాయిల తిరుగుబాటు అనంతరం భారతదేశపు రాజకీయ భవిష్యత్తు పూర్తిగా మారిపోయింది. ఆ తిరుగుబాటును కర్కశంగా అణచివేసిన ఇంగ్లీషు పాలకులు (బ్రిటిష్ వారు) దేశ రాజకీయ ముఖచిత్రాన్ని మార్చివేశారు. అప్పటి వరకు ఈస్టిండియా కంపెనీ పాలనలో ఉన్న సంస్థానాలన్నీ నేరుగా ఇంగ్లాండు రాణీ పాలనలోకి, అంటే బ్రిటిష్ రాచరికపు పాలనలోకి వెళ్ళిపోయాయి. విక్టోరియా రాణి మనదేశానికి మహారాణి అయ్యింది. నేరుగా పరిపాలనా పగ్గాలు చేపట్టింది. దేశమంతా పెల్లుబుకుతున్న స్వాతంత్ర్య నినాదాలు, తెల్ల దొరల పాలనపై నిరసనలు కఠినంగా అణచివేయబడ్డాయి. వాక్ స్వాతంత్ర్యం, వ్యక్తి స్వాతంత్ర్యం పూర్తిగా అడుగంటి పోయాయి. బ్రిటిష్ వారికి లొంగిపోయిన సంస్థానాలలో ప్రజాజీవనం ఒక

మాదిరిగా ఉంటే, వారిని వ్యతిరేకించిన చోట పరిస్థితులు దారుణంగా ఉండేవి. భారతీయులను తెల్ల దొరలు బానిసల్లాగ, జంతువుల కన్నా హీనంగా చూసేవారు.

ఆధ్యాత్మికంగా ప్రజలు మూఢ విశ్వాసాలతో ఉండేవారు. హిందూ మతాన్ని గట్టిగా పాటించలేని దుస్థితి. వర్ణ వ్యవస్థ బాగా దెబ్బతింది. కులవృత్తులు దెబ్బ తిన్నాయి. ఈ పరిస్థితులలో సంఘ సంస్కరణ, మత సామరస్యం ప్రధాన అంశాలుగా మారాయి.

మెకాలె ప్రవేశపెట్టిన విద్యా సంస్కరణల వలన మనదేశంలో ఆంగ్ల విద్యా బోధన మొదలైంది. ఈ విషయంలో బెంగాల్ రాష్ట్రం ముందు ఉండేది. ఆంగ్ల విద్య వల్ల ప్రశ్నించే స్వభావం, తర్కించే స్వభావం, హేతువాదం భారతీయులకు అలవడ్డాయి. ప్రపంచ వ్యాప్తంగా ఏయే విప్లవాలు జరిగాయో, జరుగుతున్నాయో ఈ దేశపు జనులకు తెలిసింది. ప్రపంచ దేశాలలోని ప్రజల సామాజిక స్థితిగతులు తెలుసుకోవడం మొదలయ్యింది. స్త్రీ విద్య ఆవశ్యకతను గుర్తించారు. బాల్య వివాహాలు, సతీ సహగమనంలాంటి సాంఘిక దురాచారాలను ఖండించడం మొదలయ్యింది. **"గుమాస్తా"**లను తయారు చేయాలని భావించిన బ్రిటిష్ ప్రభుత్వం, ఆంగ్ల విద్య వల్ల అద్భుతమైన దేశభక్తులను తయారుచేసింది. ఒక ప్రక్క ఆంగ్ల విద్యను, వారి సామాజిక దృక్పథాన్నీ అర్థం చేసుకుంటూ, ప్రజలలో సాంఘిక దురాచారాల పట్ల అవగాహన కలిగించడానికి గొప్ప సంఘ సంస్కర్తలు బయలుదేరారు.

ఆంగ్ల విద్య వలన, పాశ్చాత్యుల అభ్యుదయ వాదం పట్ల ఆకర్షితుడై భారతీయ సమాజాన్ని ఒక క్రొత్త దారిలో నడిపించాలని కంకణ బద్ధుడైన బెంగాల్ కు చెందిన **రాజా రామమోహన రాయ్** గొప్ప సంఘ సంస్కర్త. దేశ భక్తుడు. బెంగాల్‌లో మొదలైన సంస్కరణోద్యమం క్రమంగా దేశమంతా వ్యాపించింది. మనకు ఆంగ్ల విద్య చేసిన మహోపకారం ఏమిటంటే- భారతీయులను ఏకం చేయడం. అప్పటి వరకు ఎవరి ప్రాంతానికి వారు, ఎవరి భాషకు వారుగా పరిమితమైన వారు ఇంగ్లీషు మాధ్యమంలో వారి భావాలను పరస్పరం పంచుకొని దేశ స్వాతంత్ర్యం గురించి సంఘటితం

జె.వి.వి.ఎస్.ఎన్.మూర్తి

# 20 వ శతాబ్దంలో తెలుగు సాహిత్య వికాసం

## వ్యావహారిక భాషా ఉద్యమం

అదే సమయంలో అంటే 1880–1900 ప్రాంతంలో తెలుగు సాహితీ లోకాన్ని మరో ఉద్యమం కుదిపేస్తోంది. అదే వ్యవహారిక భాషా ఉద్యమం. దీనికి నాయకుడు– గిడుగు రామమూర్తి పంతులు. ఈయన విజయనగరాన్ని కేంద్రంగా చేసుకుని ఈ ఉద్యమాన్ని నడిపించాడు. ఉత్తర కోస్తాంధ్రలో ప్రారంభమైన వాడుక భాషా ఉద్యమం 20వ శతాబ్ది ప్రారంభానికి, అంటే 1920 నాటికి రాష్ట్రమంతా ప్రభంజనంలా వ్యాపించింది. సాహిత్యం సామాన్య ప్రజలకు కూడా అర్థమయ్యేలా ఉండాలి, వారి సమస్యలను ప్రతిబింబించాలిగాని గ్రాంథికంలో కాదు అనేది వ్యవహారిక భాషా వేత్తల నినాదం. గిడుగు ఆలోచనలకు ఊతమిచ్చిన వాడు గురజాడ. వారికి ఆర్థిక, నైతిక సహాయాన్నందించిన వారు, విజయనగరం మహారాజా వారు.



మహారాజా కళాశాలలో గిడుగు, గురజాడ సహాధ్యాయులు. ప్రాణమిత్రులు. గిడుగు ఆదర్శానికి గురజాడ సహాయం చేస్తే, గురజాడను మంచి రచనలు రచనలు చేసేలా గిడుగు ప్రోత్సహించాడు. వీరిద్దరి కృషికి ఆనాటి మహారాజా ఆనంద గజపతి ఆర్థిక, నైతిక సాయాన్ని అందించాడు. సంస్కృత పదబంధనాలతోను, ఛందస్సు అనే ఉక్కు సంకెళ్ళతోను బంధించబడి ఉన్న మన తెలుగు భాష ప్రజలకు అంటే సామాన్యులకు ఏమాత్రం ఉపయోగపడని రీతిలో ఉండేది. రాజుల మీద, రాణుల మీద, వారి అంతఃపుర వైభవాల మీద శతకాలు, ప్రబంధాలు వ్రాయడమే కవుల పనిగా ఉండేది. పరవస్తు చిన్నయసూరి ఏర్పాటు చేసిన వ్యాకరణ నిబంధనలను కవులంతా పాటించేవారు. సాహిత్యం ప్రజలకు చేరువ కాకపోగా దూరమైపోయే పరిస్థితులు

ఏర్పడ్డాయి. అటువంటి సమయంలో ప్రజలు మాట్లాడుకునే భాషలో సాహిత్యం రావాలనే నినాదంతో గిడుగు రామమూర్తి గొప్ప ఉద్యమాన్ని నడిపాడు.

గిడుగు రామమూర్తి పంతులు (1863–1940) గొప్ప మేధావి. పరిశోధకుడు. సవరలతో కలిసి జీవించి, వారి భాష నేర్చుకొని, వారి భాషకు లిపిని, స్వరూపాన్ని తయారుచేసిన భాషావేత్త. వాడుక భాషకు పెద్దపీట వేయాలనే తన వాదనతో సంప్రదాయ వాదులమీద తిరగబడ్డాడు. అనేక ఆధారాలతో గ్రాంథిక భాషలోని తప్పులను ఎత్తి చూపించాడు. ఊరూరా తిరిగి వాడుక భాషను ప్రామాణిక భాషగా చేయాలని ప్రచారం చేసాడు. వాడుక భాషా ఉద్యమ పితామహుడు గా నిత్య స్మరణీయుడయ్యాడు.

గ్రాంధికభాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుకభాషలోకి తీసుకు వచ్చి, నిత్య వ్యవహారంలోని భాషలో ఉన్న అందాన్నీ, వీలునూ తెలియజెప్పిన మహనీయుడు. ఆంధ్రదేశంలో వ్యావహారిక భాషోద్యమానికి మూలపురుషుడు. బహుభాషా శాస్త్రవేత్త, చరిత్రకారుడు, సంఘసంస్కర్త, హేతువాది. శిష్టజన వ్యవహారికభాషను గ్రంథరచనకు స్వీకరింపజేయడానికి చిత్తశుద్ధితో కృషిచేసిన అచ్చతెలుగు చిచ్చర పిడుగు గిడుగు. గిడుగు ఉద్యమంవల్ల ఏ కొద్దిమందికో పరిమితమైన చదువు వ్యావహారికభాషలో సాగి, అందరికీ అందుబాటులోకి వచ్చింది. పండితులకే పరిమితమైన సాహిత్య సృష్టి, సృజనాత్మకశక్తి ఉన్న ప్రతి ఒక్కరికీ వీలైంది. గిడుగు రామ్మూర్తి జయంతి ఆగష్టు 29 ని **"తెలుగు భాషా దినోత్సవం"**గా జరుపుకుంటున్నాము.

గిడుగు వెంకట రామమూర్తి 1863 ఆగష్టు 29 వ తేదీ శ్రీకాకుళానికి ఉత్తరాన ఇరవైమైళ్ళ దూరంలో ముఖలింగ క్షేత్రం దగ్గర ఉన్న పర్వతాలపేట అనే గ్రామంలో జన్మించాడు. అతని తండ్రి వీర్రాజు, తల్లి వెంకమ్మ. చిన్నతనంలోనే తండ్రి గతించడంతో విజయనగరంలో మేనమామగారి ఇంట్లో ఉంటూ చదువుకున్నాడు. మహారాజావారి ఇంగ్లీషు పాఠశాలలో ప్రవేశించి 1875 మొదలు 1880 వరకు విజయనగరంలో గడిపాడు. 1879లో మెట్రిక్యులేషన్ పరీక్షలో ఉత్తీర్ణుడయ్యాడు. ఆ రోజుల్లో గురజాడ అప్పారావు రామమూర్తికి సహాధ్యాయి. ఆ ఏడే రామమూర్తికి పెండ్లి అయింది. 1880లో

# తెలుగు కథా రచయితలు

ఆధునిక యుగంలో అంటే 20, 21 శతాబ్దాలలో తెలుగు సాహిత్యంలో ఎన్నో గొప్ప ప్రయోగాలు జరిగాయి. ఎన్నో గొప్ప రచనలు వచ్చాయి. పద్య కవిత్వం కన్న వచన కవితలకు ఆదరణ పెరిగింది. దానితోపాటు గద్య రచన బాగా పెరిగింది. అంటే నవలలు, నవలికలు, కథలు, కథానికలు, వ్యాసాలు, సమీక్షలు, తులనాత్మక పరిశీలనలు ఎక్కువగా వచ్చాయి. తెలుగువారి జీవితాలను, ముఖ్యంగా మధ్య తరగతి ప్రజల స్థితిగతులను కళ్ళకు కట్టినట్లు చూపించే రచనలు ఎన్నో వచ్చాయి. అదేవిధంగా రైతుల కష్టాలు, భూ పోరాటాలు నేపథ్యంగా ఉత్తమమైన కథలెన్నో వచ్చాయి. మరోప్రక్క సాహితీ రంగంలో మహిళల ప్రవేశం పెద్ద ఎత్తున జరిగింది. విద్యావంతులైన స్త్రీలు సామాజిక అసమానతలపైన, స్త్రీల పట్ల చూపుతున్న వివక్ష పైన, స్త్రీ స్వాతంత్ర్యం పైన ఎన్నో రచనలు చేసారు. మానవతా వాదం, స్త్రీ వాదం, దళిత వాదం ప్రతిబింబించేలా చాలా రచనలు వచ్చాయి. తెలుగు సాహితీ వనంలో మహా వృక్షాల వంటి కొందరు రచయితల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

**శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి(1891–1961):**



20 వ శతాబ్దపు తెలుగు కథకులలో విశిష్టంగా చెప్పుగోదగ్గ రచయిత శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి. భాషలో, భావంలో, తెలుగు నుడికారం ప్రయోగించటంలో ఈయన పేరెన్నిక గన్నవాడు. ఆయన జీవితం ఒక సంధి యుగంలో గడిచింది. ఒక పక్క పాత సంప్రదాయాలు వెనక్కి లాగుతూ ఉండగా, పాశ్చాత్య నాగరికత మరొక పక్క ఆకర్షిస్తూ ఉండగా ఆ పాత కొత్తల కలయికని తన రచనలలో ప్రతిభావంతంగా చిత్రించేడీయన.

వేదవేదాంగాలు తరతరాలుగా అధ్యయనం చేసే కర్మిష్టులూ, పండితులూ అయిన కుటుంబంలో పుట్టి, సంస్కృతానికి స్వస్తి చెప్పి, తెలుగులో చిన్న కథలని రాయటం ప్రవృత్తిగా ఎన్నుకుని ఆ చిన్న కథకి కావ్యప్రతిపత్తి కలిగించిన సాహిత్య శిల్పి, సుబ్రహ్మణ్యశాస్త్రి. ఆయన ఆత్మకథ పేరు అనుభవాలూ జ్ఞాపకాలు.

సుబ్రహ్మణ్యశాస్త్రి 1891 ఏప్రిల్ 23న తూర్పు గోదావరి జిల్లా పొలమూరులో జన్మించాడు. ఈయన తల్లిదండ్రులు మహలక్ష్మీ సోదెమ్మ, లక్ష్మీపతి సోమయాజులు. వేదం, జ్యోతిష్యం మరియు ధర్మ శాస్త్రాలను చదివారు.

ఈయన గాంధీ, ఖద్దరు, హిందీ – ఈ మూడింటినీ వ్యతిరేకించారు.

సుబ్రహ్మణ్య శాస్రి 75 కథలు రాసాడు. ఈయన కథలలో విషయాన్ని ప్రణయం, సంఘసంస్కారం, ప్రబోధం, కుటుంబజీవితం, అపరాధ పరిశోధనం, భాషావివాదాత్మకం, అవహేళనాత్మకం, చారిత్రకం అనే విషయాలుగా విభజించచ్చు. ఇవేకాక శ్రీపాద అనేక పద్య రచనలు, నవలలు, నాటకాలు, అనువాదాలు, వైద్య గ్రంథాలు కూడా రాసాడు.వాటిలో కొన్ని: ఆత్మబలి, రక్షాబంధనం, రాజరాజూ, కలంపోటు, వీరపూజ, వీరాంగనలు, మహాభక్త విజయము, ఆయుర్వేద యోగ ముక్తావళి, వైద్యక పరిభాష వగైరా. శాస్త్రి తన ఆత్మకథ–అనుభవాలూ–జ్ఞాపకాలూనూని ఎనిమిది సంపుటాలుగా ప్రచురించ దలిచాడు. కానీ శాస్త్రి అకాలమరణంతో అది మూడు సంపుటాల దగ్గర నిలిచిపోయింది. ఈయన రచనలు ఆంధ్రప్రదేశ్ పాఠశాల, కళాశాలలలో పాఠ్యాంశాలుగా కూడా ఉన్నాయి. శాస్త్రి తొమ్మిదేళ్ళ పాటు **'ప్రబుద్ధాంధ్ర'** పత్రిక నిర్వహించారు. గిడుగు రామమూర్తిలాగా ప్రముఖ వ్యావహారిక భాషావాది. కలం పేర్లతో శతాధిక వ్యాసాలు రాసారు. అనేక అష్టావధానాలు కూడా చేసారు. 1956 లో కనకాభిషేకం అందుకున్నారు.

శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి 1961 ఫిబ్రవరి 25 న మరణించారు.

# తెలుగు సాహితీ, చరిత్ర పరిశోధకులు

## తెలుగు సాహితీ, చరిత్ర పరిశోధకులు

తెలుగు వెలుగులు అనే ఈ వ్యాసావళిలో ప్రధానంగా తెలుగు భాష చరిత్ర, వికాసం, తెలుగు సాహిత్యం పరిణామం, దానికి సంబంధించిన ఇతర రంగాల గురించి చర్చించడం జరిగింది. 18వ శతాబ్దానికి ముందు సాహిత్యమంతా రాజులను, రాజాస్థానాలను ఆశ్రయించి ఉండేది గనుక చరిత్రనూ, సాహిత్యాన్నీ విడదేయలేని స్థితి. అందువల్ల చరిత్రను కూడా వ్రాయడం జరిగింది. కాని మన తెలుగు సాహిత్యంలో 1900 సంవత్సరాన్ని ఒక మలుపుగా భావిస్తే, అప్పట్నించి సాహిత్యం పజ్రల మధ్యకు రావడం మొదలయ్యింది. తరువాతి రోజుల్లో ప్రజలే సాహిత్యాన్ని పోషించారు. అందువల్ల చరిత్ర జోలికి పోకుండా, కేవలం సాహిత్యంలో వస్తున్న మార్పుల గురించి, క్రొత్త పోకడల గురించీ చర్చించడం జరిగింది. స్వాతంత్రోద్యమంలో పాల్గొన్న ఆంధ్రుల గురించి వ్రాయడం మొదలుపెడితే ఈ వ్యాసం అందుకు సరిపోదు. అందుచేత 19, 20 శతాబ్దాల ఆంధ్ర చరిత్ర జోలికి పోకుండా ఈ వ్యాసాన్ని కేవలం సాహిత్యానికి మాత్రమే పరిమితం చేయడం జరిగిందని గమనించ ప్రార్థన.

కవులు, కవయిత్రులు, రచయితలు, రచయిత్రులు– వీరి తర్వాత మనం స్మరించుకోవలసిన వారు ఇంకా ఉన్నారు. వారిలో ముఖ్యులు– చరిత్ర పరిశోధకులు.

అస్తవ్యస్తంగా ఉన్న మన చరిత్రను శాసనాల ద్వారా, తాళపత్ర గ్రంథాల ద్వారా, కవి కాలాదుల ద్వారా, విదేశీ యాత్రికులిచ్చిన వివరణల ద్వారా సరిపోల్చి, రాజవంశాల చరిత్రను, వారి కాలంలో జరిగిన రాజకీయ, సామాజిక మార్పులను, చారిత్రాత్మక సంఘటనలను క్రమబద్ధీకరించి, చరిత్రకు ఒక హేతుబద్ధమైన రూపాన్ని కల్పించేవారే– చరిత్ర పరిశోధకులు. వారే లేకపోతే మన చరిత్ర అనేక అతిశయోక్తులతో, అపోహలతో నిండి ఉండేది. దీనికి నడుంకట్టి ముందుకు వచ్చినవారు ఆనాటి మన బ్రిటిష్ పాలకులు. మన

ప్రాంతాలలో కలెక్టర్లుగా, ఇంజనీర్లుగా, సర్వేయర్లుగా నియుక్తులైన కొందరు బ్రిటిష్ అధికారులు మన భాషపైనా, సాంస్కృతిక వైభవం పైన ఆసక్తిని కనపరచి, కొంత సమయాన్ని వెచ్చించి, మన శాసనాలను గుర్తించి, వాటిని శాస్త్రీయ పద్ధతిలో పరిష్కరించి మన గత చరిత్రకు సంబంధించిన ఎన్నో విశేషాలను మనకందించారు. ఈ విషయంలో వారికి మనం కృతజ్ఞతలు చెప్పుకోవాలి.

1754 నుంచి 1850 వరకు ఈస్టిండియా కంపెనీ తరఫున మన దేశంలో సర్వేయర్‌గా, ఇంజనీరుగా పనిచేసిన **కల్నల్ కాలిన్ మెకంజీ** రాయలసీమ ప్రాంతాన్ని సర్వే చేస్తూ, సంబంధించిన చారిత్రక ఆధారాలను సేకరించాడు. అక శాసనాలను పరిష్కరించి ఇంగ్లీషు భాషలోనికి తర్జుమా చేయించాడు. మైసూరు రాజు టిప్పు సుల్తాన్ బ్రిటిష్ సేనలతో జరిగిన యుద్ధంలో శ్రీరంగపట్టణం దగ్గర మరణించినపుడు అక్కడి రాజ పత్రాలను, తాళ పత్రాలను సేకరించాడు. ఈ కృషిలో ఆయనకు ముగ్గురు తెలుగు సోదరులు బాగా సహకరించారు. వారే కావలి వెంకట బొర్రయ్య, లక్ష్మయ్య, రామస్వామి సోదరులు. వీరు ఎక్కువగా చదువుకోక పోయినా పట్టుదలతో తెలుగు, తమిళ, కన్నడ, సంస్కృత, ప్రాకృత భాషలను నేర్చుకొని అనేక శాసనాలను ఆంధ్రీకరించారు. వాటిలోని చారిత్రక అంశాలను క్రోడీకరించారు. ఈ సోదరులిచ్చిన సమాచారాన్ని మెకంజీ దొర విశ్లేషించి, క్రమబద్ధీకరించి, లండన్‌లోని ఏషియాటిక్ సొసైటీలో పరిశోధనా పత్రాలను సమర్పించాడు. అనేక అరుదైన గ్రంథాలను సేకరించి మద్రాసులోని పుస్తక భాండాగారంలో (లైబ్రరీ) భద్రపరిచాడు.

మరొక మహనీయుడు– **జె.పి.ఎల్.గ్విన్** (1916–1999). లండన్‌లో జన్మించి, ఐర్లండ్ ట్రినిటీ కాలేజీలో క్లాసికల్ స్టడీస్ చదివి, స్వర్ణ పతకాన్ని పొందారు. 1937లో ఇండియన్ సివిల్ సర్వీస్ (ICS) అధికారిగా భారతదేశం వచ్చి ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో పనిచేసారు. సి.పి.బ్రౌన్ తయారుచేసిన తెలుగు– ఇంగ్లీషు నిఘంటువును సంస్కరించి, 28,000 పదాలతో డిక్షనరీ తయారు చేసారు. ఆయన తెలుగులో ధారాళంగా మాట్లాడేవారు. తెలుగు అకాడమీ స్థాపనలో ముఖ్య భూమిక వహించారు. బెంజిమన్ షూల్జ్ (1690–1760) డెన్మార్క్ రాజు పంపగా మద్రాసు చేరిన మిషనరీ. 1728లో గ్రమాటికా

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Telugu+Velugulu+Telugu+Vara mandi**

* * *